# మాష్టారు కోరిక తీరింది

—తూములూరి

ఆకాశం మేఘావృతంగా ఉంది అక్కడక్కడ ఒకటి రెండు చుక్కలూ చెళక్, చెళక్‌మంటూ మేఘాలచాటుకు తప్పుకొంటున్నాయి. బహుశా ఇప్పుడో ఇంకొంచెంసేపటిలోనో చినుకులువచ్చే సూచనలు కానవస్తున్నాయి.

రంగాచార్యుల మాష్టారు వీధి వాకిటిలో మంచంమీద పడుకొని ఆకాశం వైపు చూస్తున్నారు. వానవచ్చేట్టు ఉంది. ఇంటిలోకి వెళితే బాగుండును కాని ఇందాక ఈ మంచం బయటకు తెచ్చేటపుడు పడినంత శ్రమ అంతా వ్యర్థం అయిపోయింది. ఏమిటోవేళగాని వేళల్లో ఈ వర్షాలు విసుక్కొన్నారు మాష్టారు.

"వర్షం వచ్చేట్టుంది లోపలికి రాకూడదూ" హనుమాయమ్మగారు కేకేసింది మాష్టారు జవాబేమీ ఇయ్యకుండాఅలాగే పడుకుండిపోయారు ఒకటి రెండుసార్లు ఆ విధంగా కేకేసి ఆయనవినిపించుకోక పోయేటప్పటికి ఆ ప్రయత్నం విరమించుకొన్నారావిడ.

పొద్దున స్కూలుకెళ్ళినపుడు రామనాథం దగ్గర చూశాడు తను. చాలా బాగుంది తన చిన్నపుడు నాన్నగారు కొనుక్కొన్న గొడుగు లాగానే ఉంది. చాలా ముద్దొస్తుంది. పదేపదేఅనుకొన్నారాయన "దీని ఖరీదెంత రామనాథం" అడిగారు రంగాచార్యుల మాష్టారు "ఇరవయి రూపాయలండీ బాబూ. ఈ రోజులలో డబ్బుకు విలువేముందండీ. వెదవ డబ్బుదేముందిలేండి అవసరాని కుంటుందని నిన్ననే పెద్ద మార్కెట్ వైపు వెళ్ళినపుడు కొనుక్కొచ్చాను" గుక్కలు తిప్పుకోకుండా చెప్పేశారు రామనాథంగారు.

"ఇరవయి రూపాయలు తనశక్తికది ఇరవయి మైళ్ళదూరంలో వెక్కిరిస్తుంది. నలుగురు పిల్లలకు చదువులు చెప్పించి ఇద్దరాడపిల్లల పెళ్ళిళ్ళు చేసి పంపించి వాటి సందర్భాలలో చేసిన అప్పులను ముష్టి మూడొందల బడి పంతులు జీతంతో తీర్చుకొంటూ జీవితం వెళ్ళదీసుకొనే తనకదిఅసాధ్యమే మరి!"

"మీరూ ఒకటి కొనుక్కోండి" రామనాథంగారి మాటలతో పరిధిలోనున్నఅలోచనలను పక్కకునెట్టి "ఆఁ,ఆ" అంటూ నవ్వారు.

టపటపమనిచినుకులు రాలుతున్నాయి అప్పటిదాకా లేవటానికి బద్ధకించినా ఇప్పుడుమాత్రం తప్పలేదు మాష్టారికి లేచి మంచం గట్రా తీసుకొని ఇంటి

లోకి బయల్దేరాను

"ఇందాకనే రమ్మంటేరాలేదు. వర్షం వచ్చేదాకా ఉండక పోతేనేం" దుప్పటి నవారు మంచం తడిసిపోయాయేనన్న బాధతో అన్నారు హనుమాయమ్మగారు.

"చల్లగాలికవే ఆరతాయిలే" మారు మాట్లాడకుండా నిద్రకుపక్రమించారు.

o o o

రాత్రి వర్ష ప్రభావం తెల్లవారినా తగ్గలేదు. అంతా ముసురు ముసురు. బడికి వెళ్ళే వేళయింది. గొడుగుంటే ఈ బాధుండకపోవునుకదా. మనస్సులో అనుకొన్నారాయన.

"ఈ వేళకు బడి మానెయ్యండి. వర్షం వస్తుంటే ఎలా వెళతారు" హనుమాయమ్మగారు అంది.

అట్లావీలుపడదే. స్కూల్లో పిల్లలకు పరీక్షలు దగ్గరకొస్తున్నాయి. పోర్షన్లేవీ కాలేదు" మానుకోవటానికి మనస్కరించలేదాయనకు

మీ చాదస్తం కాకపోతే ఈ వర్షంలో పిల్లలు మాత్రం రావొచ్చారా ఏమిటీ" హనుమాయమ్మగారిమాటపూర్తి గాకుండానే రామనాధంగారు గొడుగుతో ప్రవేశించి "రండి మాష్టారు వేళయిపోయింది, నా గొడుగులో వెళదాము అన్నారు.

అప్పటిదాకా ఎట్లా వెళ్ళటమా అని సందేహించిన మాష్టారుకి సమస్య పరిష్కారమయింది. ఇద్దరూ కలసిబయలుదేరారు. వర్ష తీవ్రత హెచ్చింది. ఇంకా స్కూలుకి వెళ్ళాలంటే ఓ పర్లాంగైనా వెళ్ళాల్సుంటుంది. ఒక గొడుగులో ఇద్దరికీ స్థలం సరిపోవటంలేదు. మీరు వెళ్ళండి మాష్టారూ గొడగు తీసుకుని నేనెమ్మదిగా నడిచొస్తాను" అన్నారు రామనాధంగారు.

ఆయన గొడుగు తీసుకొని తనువెళ్ళటం బాగుండదనిపించింది. "మీరేవెళ్ళండి అందులో మీకు ఫస్టవరే క్లాసుంది. నాకెట్లాగో రీజరే" మాష్టారు బలవంతంవల్ల రామనాధం ఒక్కడే ముందుకు సాగాడు లోపల అతనికీ బాధగానే ఉన్నా అవసరము అట్లాంటిది మరి।

స్కూలుకు చేరేటప్పటికి పూర్తిగా తడిసిపోయారురంగాచార్యుల మాష్టారు. "అదేమిటి మాష్టారు వర్షంలో తడుసుకొంటూ వచ్చారు. గొడుగులో రాకపోయారా"విద్యార్థిరాముఅడిగాడు. మాష్టారంటే అతనికెంతో భక్తి దానికిమించిన గౌరవం "కొనాలిరా బాబూ" నవ్వుతూ అన్నారాయన.

"మా యింటిలో రెండు ఉన్నాయి మాష్టారూ, మా నాన్నగారినడిగి ఒకటి తీసుకొస్తాను" మాష్టారు పరిస్థితి అర్థం చేసుకొని అన్నాడు రాము.

"అబ్బేఅట్లాంటిదేమీచెయ్యొద్దు"వాడికి తనపైనున్న ప్రేమకి పుబ్బొంగిపోయారాయన ఆ తరువాత మూడు రోజులైనా మాష్టారు బడికెందుకు రావడంలేదాఅని రామూ గొడుగుతీసుకొని మాష్టారింటికి వెళ్లాడు.

మొన్న వర్షంలో తడవటంచేత ఆరోగ్యం అంతంతమాత్రంగా ఉన్న

మాష్టారుకి జరతీవ్రత బాగా హెచ్చింది. రామూ మాష్టారు దగ్గరకు వెళ్ళి చూశాడు ఆయన కళ్లు మూసుకుని పడుకొని ఉన్నారు. "మాష్టారు" పెద్దగా పిలిచాడు రాము కొంచెం సేపటికి కళ్ళు తెరచి చూశారు మాష్టారు" ఇదిగోనండి మీకోసము గొడుగు తెచ్చాను" సంతోషంగా అన్నాడు.

"ఎందుకు బాబూ నేనొద్దని చెప్పలేదు" నీరసంగా అన్నారాయన.

"వొద్దంటే మాష్టారు మొన్న వర్షములో తడవబట్టేగదా మీకీ దిక్కుమాలిన జ్వరం వచ్చింది. ఇకమీద మీరెప్పుడూ వర్షంలో తడవరాదని తెచ్చాను తీసుకోండంటూ ఆయన మంచంమీద ఉంచాడు.

చేతిలోకి తీసుకొని చూశారుమాష్టారు గారు. రామనాథం గొడుగుకంటే చాలా బాగుందని. కృతజ్ఞాతాపూర్వకముగా చూశారు రామూవైపు మాష్టారు తన మాట మన్నించారన్న సంతోషంతో వెళ్లాడు రామూ.

ఆదివారం స్కూలుకు సెలవు. సోమవారం మళ్ళీ ముసురు. మాష్టారు బడికి రాలేదు. ఎందుకై ఉంటుందబ్బా తను గొడుగిచ్చాడుకదా: జ్వరం తగ్గలేదేమో! తరువాత కొద్దిసేపటికి ఎవరి ద్వారానో స్కూలంతటకీ తెలిసింది మాష్టారు కన్నుమూశారని, స్కూలు స్కూలంతా తరలివెళ్ళింది మాష్టారిని చివరిసారిగా చూడడానికి.

మాష్టారును తీసికెళ్ళటానికన్ని ఏర్పాట్లు జరిగాయి వర్షంతగ్గలేదుముఖం మీద నీటిచుక్కలు పడకూడదన్నారందరూ. ఇంటిలో మూలగానున్న గొడుగు తెచ్చి మాష్టారు తలకింద పెట్టారు. అది రామూ ఇచ్చినదే రామూ కళ్ళల్లోనీళ్ళు తిరిగాయి రామనాధంగారి కళ్ళాదృశ్యం చూసి చెమరించాయి. "గొడుగొకటి కొనాలోయ్" అన్నాయన మాటలు రామనాథంగారి చెవుల్లో మారుమోగాయి. ఆ కోరిక ఈ విధంగా.

★

## కన్యాశుల్కపు కన్నీరు

తండ్రి:— కట్నం పెరిగిందని పెళ్ళిచెయ్యకుండ యిన్నాళ్ళు వుంచానురో కొడకో....

ఒకేసారిలా కన్యాశుల్కం వస్తుందనుకోలేదురో దేముడో (ఏడుస్తూ)

కొడుకు:— ఏంఫరవాలేదులేనాన్న అక్కయ్యకు విడాకులు విప్పించి మరోపెళ్ళిచేస్తేసరి, నాక్కావలసిన కట్నం అక్కయ్యకొస్తుంది కదా!